ముదిరాజ్‌ల ఆర్థికాభివృద్ధికి కృషి చేశాం

- వంద శాతం ఉచితంగా చేప పిల్లలను అందించిన ఘనత బీఆర్‌ఎస్‌దే
- జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి
- బొమ్మకూర్, మల్లన్నగండి రిజర్వాయర్‌లో చేప పిల్లలు వదిలిన పల్లా

బొమ్మకూర్ రిజర్వాయర్‌లో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే పల్లా

నర్మెట, అక్టోబర్ 16: ముదిరాజ్‌ల ఆర్థికాభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాజీ సీఎం కేసీఆర్ ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడ్డారని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొమ్మకూర్ రిజర్వాయర్‌లో లక్షా ఇరవై అయిదు వేలు, మల్లన్నగండి రిజర్వాయర్‌లో 2 లక్షల యాభై వేల ఉచిత చేప పిల్లలను బుధవారం వదిలారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మత్స్యకారులకు వంద శాతం సబ్సిడీపై ఉచితంగా చేప పిల్లలను అందించడమే కాకుండా వారికి ద్విచక్ర వాహనాలు, ట్రాలీ ఆటోలు అందించిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీ, ప్రభుత్వానిదేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో ముదిరాజ్‌లను రాజకీయంగా, సామాజికంగా తగిన స్థానం కల్పించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన మాదిరిగా ఈసారి కూడా అన్ని చెరువులకు చేప పిల్లల ను పంపిణీ చేయాలన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గం లో గతంలో పోలిస్తే 50 శాతం మాత్రమే పంపిణీ చేశారని, మిగతా చేప పిల్లల ను పంపిణీ చేసేలా ప్రభుత్వా న్ని కోరుతున్నామని అన్నా రు. కార్యక్రమంలో డీఎఫ్‌వో రాణాప్రతాప్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, మాజీ జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జనగామ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్నె సిద్దిలింగం, బీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కందుకూరి ప్రభాకర్, సొసైటీ జిల్లా చైర్మన్ నీల రాజు, డైరెక్టర్ తుపాకుల సంపత్, మత్స్యకార్మిక సంఘం నాయకులు నీరేటి సుధాకర్, బీఆర్‌ఎస్ నాయకులు పండుగ మల్లేశం, ఇట్టబోయిన రమేష్, మల్లన్నగండి సొసైటీ చైర్మన్ వడపల్లి రాజు, డైరెక్టర్ రజినీకాంత్, బాషబోయిన రాజు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి రూ.15.41 కోట్లు మంజూరు

జనగామ చౌరస్తా: జనగామ నియోజకవర్గంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో 13.20 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రూ.15,.41 కోట్లు మంజూరు చేయించినట్లు ఎమ్మె ల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. బచ్చన్నపేట మండలంలోని బండనాగారం నుంచి కట్కూరుకు వెళ్లే మార్గంలో 5 కిలోమీటర్లు, జనగామ మండలంలోని సుందరయ్య నగర్‌కు 3 కిలోమీటర్ల మేర పీడబ్ల్యూడీ రోడ్డు, మద్దూరు మండలంలోని లద్నూరు నుంచి వంగపల్లికి 5.20 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతాయన్నారు.

గీత కార్మికులు రక్షణ కిట్లు ఉపయోగించాలి

గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా రక్షణ కిట్లను ఉపయోగించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు రక్షణ మోకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రవీందర్, ఎక్సైజ్ సీఐ ప్రభావతి, ఎస్సైలు జనార్దన్, రాధిక, రక్షణ కిట్ల మాస్టర్ ట్రెయినర్ బాల్నె వెంకట మల్లయ్య, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు వడ్లకొండ వెంకటేశ్, మార్క ఉపేందర్, బుర్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'సీఎం కప్' ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే

జిల్లాకు చేరుకున్న సీఎం కప్-2024 క్రీడా జ్యోతికి బుధవారం యశ్వంతాపూర్ ఎల్లమ్మ గుడి వద్ద ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ సీఎం కప్ పోటీల్లో గ్రామీణ స్థాయి క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకొని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బీ వెంకట్‌రెడ్డి, ఆర్డీవో కొమురయ్య, ఏసీపీ పార్థసారథి, కార్మికశాఖ అధికారి కుమారస్వామి, డీపీఆర్వో కలువాల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెంటర్లలో వడ్లు కొనాలి
- అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్
- గోవర్ధనగిరి, శివునిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

శివునిపల్లిలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్

రఘునాథపల్లి/స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబర్ 16: కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ సూచించారు. రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి, స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామాల్లో బుధవారం వానకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంటలకు గిట్టు బాటు ధర కల్పించడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వడ్లు కొనుగోలు చేయాలన్నారు. ఏగ్రేడ్ ధర రూ.2320, కామన్ గ్రేడ్ ధర 2300 ఉందని, సన్న రకాలకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతులు శారులు వద్ద ధాన్యం అమ్ముకొని మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యారెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, డైరెక్టర్లు గోళి శ్రీనివాస్, కుమారస్వామి, డీఆర్డీవో వసంత, సివిల్ సప్లయీస్ డీఎం హథీరాం, డీఎస్‌వో సరస్వతి, డీపీఎంలు రాజేంద్రప్రసాద్, సమ్మక్క, తహసీల్దార్లు మోహిన్ హుస్సేన్, వెంకటేశ్వర్లు, ఎంపీడీవోలు శ్రీనివాస్, విజయశ్రీ, ఆర్‌ఐ రవీందర్, ఏపీఎంలు సారయ్య, కుమారస్వామి, ఏవోలు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రన్‌కుమార్, ఏఈవోలు వినోద్, ఈశ్వరి, వీవోఏ రమ, భాగ్యలక్ష్మి, వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, దివ్యజ్యోతి గ్రామైక్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలు బోగస్: బీఆర్‌ఎస్ నాయకులు

కొడకండ్ల, అక్టోబర్ 16: ఇందిరమ్మ కమిటీలు బోగస్ అని బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు సిందే రామోజీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవోలకు బీఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీలు గ్రామ సభలు నిర్వహించకుండా ఏర్పాటు చేయడంపై మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ గాంధీ నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ పేరం రాము, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, దీకొండ వెంకటేశ్వర్ రావు, బాకీ ప్రేమ్‌కుమార్, వీరసోములు, భాస్కర్‌రెడ్డి, కుమార్, కుంచం హరీశ్, సయ్యద్ బాబర్, శోభన్, నరేశ్, రాజ్‌కుమార్, లింగయ్య, రామాచారి, రణధీర్, నరేష్, శ్రీనివాస్, వెంకన్న, బిక్షపతి, వెంకటేశ్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

పాలకుర్తి: అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ పాలనలో మునిగిపోయిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్ తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పార్టీ శ్రేణులు కలిసి బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములుకు ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి గ్రామ సభల ద్వారా ఎన్నిక చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, వైస్ చైర్మన్ కారుపోతుల వేణుగౌడ్, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్‌రెడ్డి, పుస్కూరి కళింగరావు, తాడెం రవి, గాదెపాక శ్రీనివాస్, దొంతమల్ల గణేష్ ,మహేందర్‌నాయక్, ఎడవెల్లి రమేష్, జోగు గోపీ, వెంకట్‌నాయక్, సురేశ్, కత్తి సైదులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ఇందిరమ్మ కమిటీలు

దేవరుప్పుల: పలు గ్రామాల్లో ఎలాంటి నిబంధనలు పాటించకుండా కాంగ్రెస్ నాయకులే ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు వేసి వాట్సాప్ గ్రూపుల్లో పెడుతున్నారని, వీటికి చట్టబద్ధత ఉందా అని బీఆర్‌ఎస్ నాయకులు ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ నేతృత్వంలో పలువురు మండల నాయకులు తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణను కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు వేసిన అనధికారిక ఇందిరమ్మ ఇండ్ల కమిటీలపై మెమొరాండం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు బస్వ మల్లేశ్, చింత రవి, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేశ్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, డైరెక్టర్లు కుతాటి నర్సింహులు, గండి పల్లి యాకయ్య, దేవరుప్పుల మాజీ సర్పంచ్ చింత యాదగిరి, బాషిపాక జేరిపోతు సాయిలు, వంగ అర్జున్, గొడుగు మల్లికార్జున్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, లొడంగి వెంకన్న, మేడ విద్యాసాగర్, తోటకూరి కిష్టయ్య, బాషిపాక అబ్బయ్య, జోగు ఐలమల్లు, సోమయ్య, పరుశరాములు, బీఆర్‌ఎస్ యూత్ నాయకులు గాదరి శ్రీకాంత్, ఉప్పుల స్వామి ఉన్నారు

గంగాపూర్‌లో ఇందిరమ్మ కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట: మండలంలోని గంగాపూర్‌లో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఉమ్మెంతుల భద్రయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా ఎడ్ల సత్తిరెడ్డి, ఇండ్ల రాములు, చిరంజీవి, జ్యోతిఅనిత, బందారం నర్సమ్మ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ నాయకులు ఉమాపతి, నర్సమ్మ, సుదర్శన్ పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్

నర్మెట, అక్టోబర్ 16: ఆసుపత్రి సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులు, మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది కొరత ఉందని స్థానికులు, సిబ్బంది తెలపగా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తామని, పూర్తిస్థాయి సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. ఆయన వెంట డీఎంహెచ్‌వో రవీందర్, వైద్యురాలు రవళి స్టెల్లా, ఎంపీడీవో అరవింద్ చౌదరి, సి బ్బంది భాగ్య, శ్రీలత, సునిత, అనిత, వేణు, లాలు ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రం సందర్శన

తరిగొప్పుల: మండలంలోని బొంతగట్టునాగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్‌లో పిల్లల సంఖ్యను పెంచాలని, సెంటర్ చుట్టూ ప్రహరీ నిర్మించాలని, మూత్రశాలలు, మంచినీటి, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో మాలతీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రంగమ్మ, కార్యదర్శి రాజ్‌కుమార్, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నర్మెట పీహెచ్‌సీలో అధికారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్

అభివృద్ధి పేరుతో కడియం మరోసారి మోసం

- ఉన్న గురుకులాలకే అద్దె చెల్లించలేదు.. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తామనడం విడ్డూరం
- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 16 : ప్రస్తుతం ఉన్న గురుకులాలకు అద్దె చెల్లించలేని కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి ఒకటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తామనడం విడ్డూరంగా ఉందని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డికి సహచర మంత్రుల సహకారం లేదని, ఆయన పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కలా ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం కాకుండా విలాసాల కోసం హెలికాప్టర్ వాడుకుంటున్నాడని విమర్శించారు. రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని, సీఎం ఏం మాట్లాడుతున్నారో ఎవరికీ అర్థం కాని పరిస్థితి ఉందని, పది నెలల్లో ఢిల్లీకి 25 సార్లు వెళ్లి రూ. 75 వేల కోట్లు అప్పు తీసుకువచ్చాడని రాజయ్య దుయ్యబట్టారు. హైడ్రా పేరుతో అమాయకులను మోసం చేస్తున్నదని, మూసీ సుందరీకరణ పేరుతో అందులోనే కాంగ్రెస్ పార్టీ కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడిందని రాజయ్య పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పేరుతో మిగతా విద్యాసంస్థలను ఏం చేయాలనుకుంటున్నారో సీఎం చెప్పాలని ఆయన అన్నారు. బీఆర్‌ఎస్‌లో ఉన్నన్ని రోజులు కేసీఆర్‌ను పొగుడుతూ, కాంగ్రెస్‌లో చేరాక విమర్శించడం సరికాదన్నారు. కడియం నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని, 10 నెలల్లో ఒక్క శంకుస్థాపన చేయలేదని రాజయ్య విమర్శించారు. కార్యక్రమంలో జయపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు మారపాక రవి, చాడ సరిత, మాజీ సర్పంచ్ సురేష్, ఆకుల కుమార్, కుంబం కుమార్, చిట్టి బాబు, మునిగల రాజు పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

క్రీడాకారుడికి అభినందన

అండర్ 14లోప్రపంచస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన పొన్న ఆదిత్య, అతని తల్లిదండ్రులు వేణు, కోమలతను మాజీ ఎమ్మెల్యే రాజయ్య అభినందించారు.

బీఆర్‌ఎస్ బీసీ సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌కూ..

జఫర్‌గఢ్/లింగాలఘనపురం: బీఆర్‌ఎస్ పార్టీ బీసీ సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కోత్వాల కుమారస్వామిని మాజీ ఎమ్మెల్యే రాజయ్య అభినందించారు. ఈ సందర్భంగా తనకు బీసీ సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నల్లెపాటి జయపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రాజ్ కుమార్, నాయకులు మారెపల్లి కరుణాకర్, యాక య్య, ఖాసీం, నరేశ్, ధనుంజయ్, కుమార్, రాజు, నాగేశ్, రియాజ్, కాట కృష్ణ ఉన్నారు. అదేవిధంగా లింగాలఘనపురం మండలంలోని మాణిక్యపురంలో బీఆర్‌ఎస్ నేత రాంబ్రహ్మం (51) మృతి చెందగా, మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు గట్టగల్ల శ్రీహరి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

విపక్షాలు విమర్శలు మానుకోవాలి: కడియం

లింగాలఘనపురం, అక్టోబర్ 16: రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నామని, ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని, విపక్షాలు విమర్శలు మానుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని వనపర్తిలో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో 40 లక్షల మందికి రూ. 39 లక్షల కోట్ల రుణమాఫీని చేశామన్నారు. సన్న ధాన్యంకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. తద్వారా రాబోయే రోజుల్లో రేషన్‌కార్డు ఉన్న వారికి, హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యాన్ని సరఫరా చేయనున్నామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్, డీఆర్డీవో శ్రీనివాస్, డీపీఎం వరలక్ష్మి, డీఏవో రామారావునాయక్, ఏడీ వసంత, డీఎం సివిల్ సప్లయీస్ హజీరాం, డీఎస్‌వో సరస్వతి, ఏవో వెంకటేశ్వర్లు, సీసీలు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్, డైరెక్టర్ బుర్రెడ్డి శ్రీలతారెడ్డి పాల్గొన్నారు. కాగా మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి తాత వంచ రంగారెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని వారి కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి: డీఈవో

రఘునాథపల్లి; అక్టోబర్ 16: పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని డీఈవో రాము సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించి, విద్యార్థులనుప్రశ్నలు అడిగి వారి నుంచి జవాబులు రాబట్టారు. అదేవిధంగా విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఎంఈవో రఘునందన్‌రెడ్డి, హెచ్‌ఎం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలు

పాలకుర్తి, అక్టోబర్16: పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సీపీఎం కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. బుధవారం మండలంలోని బమ్మెరలో నిర్వహించిన పార్టీ మహాసభకు సోమసత్యం అధ్యక్షత వహించగా, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు చేయాలన్నారు. బమ్మెర నూతన శాఖ కార్యదర్శిగా సోమసత్యంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఒగ్గుల కొమురయ్య, సోమన్న, మల్లేష్, రజిత తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్‌పర్సన్‌కు సత్కారం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 16 : స్టేషన్ ఘన్‌పూర్ మార్కెట్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన జూలుకుంట్ల లావణ్యాశిరీష్ రెడ్డిని అధికారులు సత్కరించారు. బుధవారం మండలంలోని శివునిపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మార్కెట్ చైర్‌పర్సన్‌ను డీపీఎం సమ్మక్క, ఎంపీడీవో విజయశ్రీ, ఏపీఎం కుమారస్వామి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వెలుగు సీసీలు రజిని, మహేశ్వరి, యాకయ్య, గ్రామైక్య సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డిని సన్మానిస్తున్న అధికారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-326503

CHANGE OF NAME
I, the undersigned ANKALLA VANITHA (New Name), previously called ANKALLA ANITHA (Old Name), and residing at H.No. 3-160, Venkatraopalli B, Tekumatla Mdl, Jayashankar Bhupalpally Dist, 506356, Telangana State, India, and solemnly declare.

CHANGE OF NAME
★ I, METTU CHANDRAMOULI (New Name) Previously Called METTA CHANDRA MOULI (Old Name) R/o H.No. 23-6-95/2/7, Durga Devi Colony, Near Kakatiya Gardens, Hunter Road, New Shayampet, Hanumakonda Dist.-506001. TG. India and Solemnly Declare. NTW-000

CHANGE OF NAME
★I, NELLURI LAKSHIMI (New Name), previously called SIRIKONDA LAKSHIMI (Old Name), and R/o H.No. 1-7-847, Shanthi Nagar, Opp. Warangal Public School, Hunter Road, Hanamkonda (Mdl), Hanumakonda Dist., TG., India, and solemnly declare. NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 16: మండలంలోని తాటికొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు మండల మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బుధవారం ఆర్థికసాయం అందించారు. తాటికొండలో ఇటీవల మృతి చెందిన రాజు, నారదాసు ఐలయ్య కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఎడమ కట్టమల్లు, నీల వెంకటనర్సు, నారదాసు కుమార్, పండుగ బద్రి, సిద్దుల సుదర్శన్, అక్కనపల్లి అంజయ్య, ఉబ్బని మల్లేశం, సాయిరెడ్డి, బాలరాజు, పాలకుర్తి నాగరాజు, అక్కనపల్లి యాదగిరి, సత్తయ్య పాల్గొన్నారు.

20న జిల్లాస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం

పాలకుర్తి,అక్టోబర్16: ఈ నెల 20వ తేదీన జిల్లాలో నిర్వహించనున్న విద్యా పరిరక్షణ కమిటీ జిల్లాస్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కమిటీ బాధ్యులు చిదురాల శ్రీనివాస్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈవో పోతుగంటి నర్సయ్య కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో పీ వెంకట్, నర్సయ్య, ఎండీ షరీఫ్, శ్రీనివాస్, శేషగిరిరావు, కమలాకర్‌రెడ్డి, సూర్యప్రకాశ్, బుచ్చయ్య పాల్గొన్నారు.

బతుకమ్మకుంటలో బీఆర్‌ఎస్ ఫ్లెక్సీని చింపేసిన కాంగ్రెస్ శ్రేణులు

బీఆర్‌ఎస్ ఫ్లెక్సీలు చింపిన కాంగ్రెస్ నాయకులు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 16: జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో దుర్గామాత పండుగ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్, బీఆర్‌ఎస్ నాయకురాలు వాంకుడోతు అనిత ఏర్పాటు చేసిన మూడు ఫ్లెక్సీలను కొందరు కాంగ్రెస్ నాయకులు చింపేసారు. ఈ ఘటనపై బుధవారం కౌన్సిలర్ అనిత విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దుర్గామాత దర్శనం కోసం వచ్చే వరకు ఫ్లెక్సీలు బాగానే ఉన్నాయని, ఆ తర్వాత చింపేసి ఉన్నాయని పేర్కొన్నారు. చుట్టుపక్కల ఇతరులు ఏర్పాటు చేసిన అన్ని ఫ్లెక్సీలు బాగానే ఉన్నాయని, కేవలం బీఆర్‌ఎస్ నాయకులు ఏర్పాటు చేసినవి మాత్రమే చింపేసి ఉన్నాయని తెలిపారు. దీన్నిబట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులే ఈ చిల్లర చేష్టలు చేశారని ప్రజలకు కూడా అర్థమయ్యిందని పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని కౌన్సిలర్ అనిత తెలిపారు.

గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

నర్మెట, అక్టోబర్ 16: రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి రాధాకిషన్ అన్నారు. మండల కేంద్రంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాల శిబిరాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాధాకిషన్ మాట్లాడుతూ.. రైతులు తప్పనిసరిగా తమ పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి నేహ, జిల్లా సహాయ సంచాలకులు వై నర్సయ్య, జేవీవో సుభద్ర, శివనాగరాజు, అనిల్, పవన్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

బచ్చన్నపేట అక్టోబర్ 16: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమంతో పాటు గ్రామీణ ప్రాంత రోడ్లకు కూడా మహర్దశ కల్పించిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని బండనాగారం నుంచి కట్కూర్ వరకు, కేసిరెడ్డిపల్లి నుంచి గోపరాజుపల్లి వరకు మట్టి రోడ్లు ఉన్నాయని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వాటి స్థానంలో బీటీ రోడ్లను మంజూరు చేయించారన్నారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు.

పెట్టుబడి పైసలు రూ. 3 లక్షల చోరీ

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 16: వ్యవసాయ పెట్టుబడి కోసం బ్యాంకు నుంచి తీసుకొస్తున్న రూ. 3లక్షల 10వేలను ద్విచక్ర వాహనం నుంచి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన స్టేషన్‌ఘన్‌పూర్‌లో బుధవారం చోటుచేసుకుంది. జఫర్‌గఢ్ మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన రైతు మంద రాజు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని యూనియన్ బ్యాంకులో క్రానః లోన్ పై రూ.2లక్షలు, శివునిపల్లి బరోడా బ్యాంకులో బంగారం కుదవపెట్టి రూ. లక్షాపదివేలు తీసుకుని తన ద్విచక్ర వాహనంలో పెట్టుకున్నాడు. తర్వాత ఓ బుక్‌స్టాల్‌లోకి పోయి వచ్చే సరికి వాహనంలోని రూ.3.10లక్షలు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. రాజు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఐ జీ వేణు, ఎస్సై వినయ్ కుమార్ ఘటనా స్థలానికి వెళ్లి సీసీ ఫుటేజీని పరిశీలించగా స్కూటీపై ఒకరు వచ్చి దొంగిలించగా, మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వేణు తెలిపారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

జఫర్‌గఢ్, అక్టోబర్ 16 : మండలంలోని తమ్మడపల్లి(జి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ, డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు సీతారామయ్య, అంచూరి సురేశ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన ఐదు డీఏలను ఏకమొత్తంగా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరావు, ఆరోగ్యరెడ్డి, సంపత్ కుమార్, రవీందర్‌రెడ్డి, ఉమామహేశ్వరి తదితరులున్నారు.

బైక్ దొంగ అరెస్టు

కొడకండ్ల, అక్టోబర్ 16: మండలంలోని మొండ్రాయి గ్రామంలో గ్లామర్ బైక్, 6 నెలల క్రితం సింగరాజుపల్లి గ్రామంలో స్ప్లెండర్ బైక్‌ను దొంగతనం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం భీమోలు గ్రామానికి చెందిన దొండపాటి చందు అలియాస్ గంగరాజును పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై రాజు నిందితుడి వివరాలు వెల్లడించారు.

నూతన ఉపాధ్యాయురాలికి సన్మానం

బచ్చన్నపేట అక్టోబర్ 16: ఇటీవల ఉపాధ్యాయురాలిగా ఎంపికైన బండికింది స్వప్న మండలంలోని మాసానిపల్లి ప్రాథమిక పాఠశాలకు రావడంతో గ్రామస్తులు, స్కూల్ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాములు, గ్రామస్తులు గీస సందీప్, నాగభూషణం, అంగన్వాడీ టీచర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు వినియోగించొద్దు: ఏసీపీ

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబర్ 16: యువత గంజాయి, గుట్కా, గుడుంబా, గ్యాంబ్లింగ్ వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దని, వీరిని తల్లిదండ్రులు పర్యవేక్షించాలని ఏసీపీ భీంశర్మ సూచించారు. బుధవారం చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీలు నిర్వహించి ఏడు వాహనాలకు రూ.1750 ఫైన్ వేసి, రిజిస్ట్రేషన్ పత్రాలు లేని 4 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం, నిషేధిత గుట్కాను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్‌రెడ్డి, చిల్పూర్, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, లింగాల ఘ న్‌పూర్ ఎస్సైలు నవీన్ కుమార్, రమేశ్, నరేశ్, బండి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి సహకరించాలి

రఘునాథపల్లి, అక్టోబర్ 16: రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సహకరించాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంద కుమారస్వామి కోరారు. ఈ మేరకు బుధవారం హనుమకొండలోని ఎంపీ కడియం కావ్యను ఆమె నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య-నజీర్ దంపతులు కుమారస్వామిని శాలువాతో సత్కరించి అభినందించారు.